

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 112 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 18 - 09 - 2022 ) పేజీలు : 9

## జనసేనను గెలిపించుకోవాలని జనమంతా ఒకటవుతున్నారు...

* జనసేన పీ.ఏ.సీ. సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు
* "నా సేన కోసం... నా వంతు.." కు విశాఖపట్నం జనసైనికులు సమిష్టిగా రూ. 2.50 లక్షలు విరాళం అందజేత

న్యూస్ ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే బలమైన అభిప్రాయం రోజు రోజుకు పెరుగుతోందని, జనసేన గెలుపు కోసం జనమంతా ఒకటవుతున్నారని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు గారు స్పష్టం చేసారు. "నా సేన కోసం... నా వంతు..." అని పార్టీ ఇచ్చిన పిలుపుకు ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూస్తుంటే జనసేన విజయం అనివార్యం అనిపిస్తోందని అన్నారు. విశాఖ పట్నంకు చెందిన జనసైనికులు పీ.వీ. శివ ప్రసాద్, శ్రీకాంత్, ధర్మేంద్ర, వీరేంద్ర "నా సేన కోసం... నా వంతు..." పిలుపుకు స్పందించి సమిష్టిగా రూ. 2.50 లక్షలు విరాళం డీ.డీ. రూపంలో నాగబాబు గారి చేతుల మీదుగా జనసేన పార్టీకి శుక్రవారం అందజేసారు.



ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ జనసైనికులు, వీర మహిళలు, జనసేన నాయకులు అందరూ కలసి కట్టుగా సమిష్టిగా ఏర్పడి జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. జనసేనాని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## నా సేన కోసం నా వంతు, కౌలు రైతు భరోసా యాత్ర కోసం రూ. 5,55,555 ఆర్థిక సాయం అందించిన యూరప్ జనసైనికులు

యూరప్ ఖండంలో స్థిరపడిన జన సైనికులు సమష్టిగా ఏర్పడి ఇంటికి దూరంగా... జనసేనాని ఆశయాలకు. దగ్గరా... అనే నినాదంతో 'నా సేన కోసం... నా వంతు... రైతు భరోసా కోసం రూ. 5,55,555 లక్షలు జనసేనకు విరాళంగా అందజేయడం అభినందనీయమని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో స్థిరపడి ఉన్న తెలుగు వారు మాతృ భూమిపై ప్రేమతో పవన్ కళ్యాణ్ గారి మీద అభిమానంతో జనసేన పార్టీకి అండగా నిలబడుతున్న ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెడతామని వెల్లడించారు. విరాళం సమకూర్చిన వారిలో రవికృష్ణ యర్రంశెట్టి, ప్రతాప రేపల్లె, రాజు గరగ, జ్యోతి దల్వాయి, ఫణి కొండా, నరేష్ మేళం ముఖ్య పాత్ర పోషించారు. సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ కోసం అండగా నిలవాలని కోరారు.



## జనసేన క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం

* పరామర్శించి భరోసా నింపిన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు.

పెడన నియోజకవర్గం, గూడూరు మండలం, కత్తులవారిపాలం గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు పన్నమనేనివీర నాగాంజినేయులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంతో మృతి చెందారు. కృష్ణా జల్లా పర్యటనలో పార్టీ పిఏసి చైర్మెన్ నాదెండ్ల మనోహర్ గారు కత్తులవారిపాలంలోని అతని ఇంటికి వెళ్లి కుటుంట సభ్యులను పరామర్శించారు. ఆ ఇంట తండ్రి తనయులు కొద్ది నెలల తేడాతో మృతి చెందిన విషయం తెలుసుకుని బాధపడ్డారు. నాగాంజనేయులు తల్లి శివనాగ మల్లేశ్వరిని ఓదార్చారు. పార్టీ క్రియాశీలక సభ్యులకు అందించే 5 లక్షల రూపాయల బీమా చెక్కును ఆమెకు అందచేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ తరపున ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమకు ఏం కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు.



ధర్మవరం - జనసేన పార్టీలోకి చేరికలు 3

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు తీసేసారు 4

దళిత కమిషనర్‌ని బదిలీ చేయడం అన్యాయం 5

ఇది దేవాలయమా? లేక వైసీపీ కార్యాలయమా? 6

## SK యూనివర్సిటీలో " నా సేన కోసం నా వంతు " అవగాహన కార్యక్రమం ఏర్పాటు

**అనంతపురం ( జనస్వరం ) :** నా సేన కోసం నా వంతు కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గం SK యూనివర్సిటీ దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని జనసేనాని పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేసుకునే వరకు జనసేన పార్టీ తలపెట్టే ప్రతి ఒక్క కార్యక్రమంలో మా వంతు సహాయం చేస్తామని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పార్టీ బ్యాంకు ఖాతాకు స్వచ్ఛంధంగా విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం సాకే పవన్ కుమార్, కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు మధు, రమణ, జనస్వరం నరేష్, పార్టీ నాయకులు రవి, మంజునాథ్ యాదవ్ త్రివేద, భాస్కర్ పాల్గొన్నారు.




## జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**హైదరాబాద్, (జనస్వరం) :** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జూబ్లీహిల్స్ ప్రశాంత్ నగర్ లో గల జనసేన పార్టీ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనసేన పార్టీ అధ్యక్షుడు రాధారం రాజలింగం పాల్గొని జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనాడు నవాబుల అండదండలతో మన తెలంగాణ ప్రజలను, మహిళలపై అఘాయిత్యాలు చేసిన రజాకార్ల పై పోరాడి అమరవీరులైన చాకలి ఐలమ్మ, దొడ్డ కొమరయ్య మరియు ఇతరపోరాట వీరులను స్మరించుకొని వారికి జోహార్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ విమోచన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలురాబోయే ఎలక్షన్ల ని దృష్టి పెట్టుకుని ఓట్లకై హడావుడి చేయడం బాధాకర విషయమని ఇకనైనా అధికారంగా ప్రకటించి రాబోయే రోజుల్లో మన తెలంగాణవిమోచన దినోత్సవాన్ని ఘనంగా చేయాలని అన్నారు. అదేవిధంగా మన జనసేన సైనికులు ప్రతి డివిజన్లో అలాగే ప్రతి గ్రామములో ఘనంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జనసేన నాయకులు, వీరమహిళలు, గ్రేటర్ హైదరాబాద్ జనసైనికులు పాల్గొన్నారు.

## కెనడా ప్రవాస భారతీయులు జనసేనకు చేస్తున్న సేవలు అభినందనీయం




**న్యూస్ ( జనస్వరం ) :** గతంలో "కౌలు రైతు భరోసా"కు రూ 5,55,555 విరాళం అందజేసారు. "నా సేన కోసం నా వంతు" కార్యక్రమంలో భాగంగా జనసేనాని పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజుని " డొనేషన్ డే" గా జరుపుకుంటూ కెనడా జనసేన టీం జనసేన పార్టీకి రూ. 11,11,111 విరాళం అందజేశారు. కెనడా జనసేన టీం గతంలో జరిగిన 2019 ఎలక్షన్స్ నుండి పార్టీకి అండగా ఉంటూ ప్రచార రథాలు అందించడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పంచడం, గ్రామ స్థాయిలో పార్టీ ప్రచార సామాగ్రిని సమకూర్చడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశారు. జనసేనాని ఏ నిర్ణయం తీసుకున్నా తుదిశ్వాస వరకూ ఆయనకు అండగా నిలబడతాం అని తెలిపారు.

# జగన్ రెడ్డి_ _ _ ఓ రాజకీయ వైఫల్యం

ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతి ఒక్కరూ నాయకుడు అవ్వలేరు. ప్రజలు అత్యంత భారీ మెజారిటీతో గెలిపించిన జగన్ రెడ్డి గారి మూడేళ్ల ప్రస్థానం గురించి క్లుప్తంగా చర్చించుకుందాం. శాసనం ద్వారా నిర్మితమై, భారత రాజ్యాంగం పట్ల నిజమైన విధేయత, విశ్వాసం చూపుతానని, రాగ ద్వేషాలు గానీ, పక్షపాతం గానీ లేకుండా శ్రద్ధతో అంతఃకరణ శుద్ధితో నా భాద్యతలను నిర్వహిస్తానని ప్రమాణం చేసిన జగన్ రెడ్డి గారు దాన్ని ఎంతవరకు నిలబెట్టుకున్నారో ఓసారి మాట్లాడుకుందాం.

ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ ఎంతో బాధ్యతగా ఉండాల్సిన వ్యక్తి నేడు ఆ అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నారు. వేల కోట్లు వ్యాపారాలు చేస్తూ లెక్కలేనంత గడించిన ఒక వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వగానే, ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు కట్టిన ఇంటికి బాత్రూం కోసమని, కిటికీల కోసమని 16 కోట్లు ప్రజాధనాన్ని వెచ్చించటం అత్యంత హీనమైన చర్య. అదే కాక పెరోల్ మీద గూండాలను, అంతర్జాతీయ స్మగ్లర్లను విడుదల చేయటం దేనికి సంకేతం? సమగ్ర పాలనలో జగన్ రెడ్డి గారు పూర్తిగా విఫలం అయ్యారు. ఆయన నిలకడలేని నిర్ణయాలు,, మాట మార్చిన వైనాలు కోకొల్లలు. తీసుకున్న నిర్ణయాల్లో దాదాపు 80 సార్లు న్యాయస్థానాలు జోక్యం చేసుకుని, చీవాట్లు పెట్టింది. అత్యున్నత స్థాయి అధికారులు, ఐఏఎస్ లు, ఐపిఎస్ లు కోర్టులకు వెళ్ళడం, జైలు శిక్షలు అనుభవించటం చాలా సాధారణం అయిపోయింది. పాలనపరమైన పరిజ్ఞానం లేకపోవడం, మొండి వైఖరి, కక్ష సాధింపు రాజకీయాలకు తెరతీసి చెడ్డపేరు తెచ్చుకున్నారు.

ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తీసుకునే నిర్ణయాలు, చేసే విధానాలు, పాలసీలు అన్నీ ప్రజల మీద ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ప్రభావం చూపుతాయి. అప్పటి దాకా ఉచితంగా దొరికిన ఇసుకను, రీచ్ ల పేరుతో వ్యాపారం చెయ్యడం, సామాన్యుడికి అందనివ్వకుండా, దళారీ వ్యవస్థ కు అప్పగించడం, ఒక స్పష్టమైన నిర్దిష్టమైన విధానాలు తీసుకునిరాకుండా కాలయాపన చేసి 75 లక్షల భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశారు.

మాట తప్పం మడమ తిప్పము అని జనాన్ని నమ్మించి ఓటు బ్యాంక్ సంపాదించిన జగన్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తాను అన్న మాట ఇచ్చి, ముఖ్యమంత్రి అయ్యాక మాత్రం దశలు వారీగా చేస్తానని మాట తప్పారు.. మద్యం ధర రెండింతలు చేసి, కడపలో మద్యం తయారీ చేసే కంపెనీల ద్వారా మద్యాన్ని కొంటూ, నేడు ప్రభుత్వమే మద్యాన్ని అమ్మేలా మార్చేశారు. గెలిచిన మూడేళ్లలో మద్యం మీద వచ్చిన ఆదాయం పెరిగిందే కానీ తగ్గలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో మద్యం నుండి వచ్చే అంచనా ఆదాయం 16 వేల కోట్లకు పైచిలుకు. గత ఏడాదితో పోలిస్తే ఇది 1500 కోట్లు ఎక్కువ. మరి ఎక్కడ మద్యపాన నిషేధం? ఇక్కడితో ఇది ఆగలేదు వచ్చే ఐదేళ్లలో మద్యం నుండి వచ్చే రాబడిని చూపించి అప్పులు చేయడం అత్యంత హీనమైన చర్య. ఇదేనా విశ్వసనీయత అంటే?

ప్రతిపక్షం లో ఉన్నప్పుడు అమరావతి అయితే అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో ఉంటుంది. అమరావతిని రాజధాని చెయ్యడం మంచిదే అని గుడి లాంటి అసెంబ్లీలో చెప్పిన జగన్ రెడ్డి, ఎన్నికలో గెలిచి ముఖ్యమంత్రి అవ్వగానే తూచ్ అనేశారు. ఒక్కటి కట్టడానికే మనకు నిధులు లేవంటే మూడు రాజధానులు అంటూ మాట మార్చేశారు. పోనీ అదైనా జరిగిందా అంటే అదీ లేదు. ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని వ్యక్తి. ఇలా పూటకో మాట మీద ఉంటే ప్రభుత్వం మీద నమ్మకం, భరోసా ఎలా ఉంటుంది? పెట్టుబడులు పెట్టాలి అంటే స్పష్టమైన, నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకునే వారే ఉండాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా, అధికారంలోకి వచ్చాక ఇంకోలా మారితే పెట్టుబడులు కూడా రావు. గెలిచిన అధికార పార్టీ ఎంపీ ఒకరు నేరుగా కియా కంపెనీకి వెళ్లి గొడవ చేయడం లాంటివి చేస్తే వేరే కంపెనీలు, పెట్టుబడులు ఎలా వస్తాయి? 16 మెడికల్ కాలేజీ లు, కడపలో ఉక్కు కర్మాగారం ఇలాంటి వాటికి వేసిన శంకుస్థాపనలు శిథిల స్థాయికి చేరుకుంటున్నాయి కానీ ఇంతవరకు కనీసం ఒక్క ఇటుక వేసింది లేదు.

మన ఇల్లైనా, రాష్ట్రమైన, దేశమైనా, ప్రపంచమైనా నడిచేది ఆర్థిక వనరుల మీదే. అలాంటి ఆర్థిక వనరులు అభివృద్ధి చెయ్యాలిగాని, అప్పులు చేసి పప్పుకూడు తినకూడదు. కరోనాలాంటి మహమ్మారి వచ్చాక ఆర్థిక పురోగతి చాలా తగ్గింది. అలాంటప్పుడు ఆర్థికాభ్యిద్ధికి కంకణం కట్టుకోవాలి. ఎందుకంటే జేబులో రూపాయి ఉంటేనే ధైర్యంగా ఉంటుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు వారికి స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పే చర్యలు తీసుకోవాలి. తగిన రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తే పెట్టుబడులు పెడతారు. ఉద్యోగాలు వస్తాయి. ఇవన్నీ వదిలేసి ఎంతసేపు అప్పులు దొరికితే తీసుకొచ్చి నాలుక మడతపడే అన్ని పథకాల పేర్లతో డబ్బులు పంచడం చాలా విచారకరం.




ఎంతసేపు ప్రచార ఆర్భాటాలు తప్ప, చేసిన అభివృద్ధి ఏముంది రాష్ట్రంలో? పేపర్ ప్రకటనల కోసం పెట్టిన దాంట్లో పాతిక శాతం కూడా ముఖ్యమంత్రి సహాయనిధి కింద పేదల కోసం ఖర్చు చేయలేదు. రంగుల పేరుతో 3000 కోట్లు ఖర్చు చేశారు. ఒక చేత్తో ఇస్తూ ఇంకొక చేత్తో లాక్కుంటున్నారు. అమరావతి రాజధానిగా అవసరం లేదు కానీ అమరావతి రాజధాని పేరుతో పెట్రోల్, డీజిల్ మీద వసూలు చేసే సెస్ (అదనపు పన్ను) మాత్రం కావాలి. రోడ్లు వెయ్యరు, బాగు చెయ్యరు కానీ వాటి పేరు మీద పెట్రోల్, డీజిల్ లో సెస్ వసూలు చేస్తున్నారు. పక్క రాష్ట్రాలలో పెట్రోల్, డీజిల్ ధరలతో పోలిస్తే మన రాష్ట్రంలో 10 రూపాయలు ఎక్కువ.

పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఆపేశారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్ని మూసేశారు. ఆ విధంగా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. ఉద్యోగాలు వరవడి ఉంటుంది. ప్రతి ఏడాది జనవరి 1 తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తాము. 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి గారు మూడేళ్లు గడుస్తున్నా ఒక్క క్యాలెండర్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలో గానీ, రాష్ట్ర ప్రభుత్వంలో గానీ PRC ఇస్తే జీతాలు పెరుగుతాయి. కానీ మన రాష్ట్రంలో మాత్రం జీతాలు తగ్గుతాయి. అదేంటో ఎవ్వరికీ అర్థం కాదు. అడిగితే ఇప్పటికే ఎక్కువ ఇస్తున్నామని బెదిరింపులు. నేను అధికారంలోకి వచ్చిన వారం లోనే CPS రద్దు చేస్తాను అని చెప్పిన జగన్ రెడ్డి గారు మూడేళ్లు అవుతున్నా దాని ఊసే లేదు. పైగా CPS రద్దు హామీ ఇచ్చేటప్పుడు దాని మీద నాకు అవగాహన లేదని యూ టర్న్ తీసుకోవడం హాస్యాస్పదం. రాష్ట్రంలో సిమెంట్, స్టీల్ రేట్లు పెంచేసి ఇసుక విషయంలో సరైన నిర్ణయం తీసులోకుండా 75 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసి రోడ్డున పడేలా చేశారు. ఉప్పు నుండి పప్పు దాకా, పెట్రోల్, డీజిల్ అన్నీ ధరలు పెంచేశారు. విద్యుత్తు ధరలు పెంచారు. స్లాబ్స్ మార్చారు, ఇంటి పన్ను దగ్గర నుండి టాయిలెట్ పన్నులు కూడా వేయడం మొదలు పెట్టి సామాన్యుల నడ్డి విరుస్తున్నారు.

పక్క రాష్ట్రాల తో పోలిస్తే మన రాష్ట్రం లో అన్నీ ధరలు ఎక్కువ. శాంతి భద్రతల విషయంలో రాష్ట్రం అట్టడుగున ఉంది. దానికి జాతీయ సంస్థలు ఇచ్చే గణాంకాలే నిదర్శనం. హత్యలు, మానభంగాలు సర్వసాధారణం అయిపోయాయి. మానభంగం జరిగితే చట్టబద్ధంగా బాధితులకు వచ్చే పరిహారాన్ని ఇచ్చేసి, మేము న్యాయం చేసామని చెప్పుకోవడం హాస్యాస్పదం. అవి చట్టపరంగా బాధితులకు రావాల్సినవి. నిందితులకు మాత్రం శిక్ష పడటం లేదు. సుగాలి ప్రీతి లాంటి వారికి న్యాయం ఎక్కడ జరిగింది? పరిశ్రమల నుండి విషవాయువులు వచ్చి చాలామంది చనిపోతే, వారికి డబ్బులిచ్చి అంతా అయిపోయింది అనుకుంటే చాలా తప్పు, న్యాయం చెయ్యడం అంటే బాధితులకు డబ్బులు, ఉద్యోగం ఇవ్వడం కాదు నిందితులకు శిక్ష పడటం. ఆ తప్పు మరలా జరగకుండా చూడడం.

జగన్ రెడ్డి గారి ఆర్థిక విధానాలు చాలా ఘోరంగా ఉన్నాయి. ఈ మాట సాక్షాత్తు కాగ్ ( కంట్రోల్ అండ్ ఆడిటింగ్ జనరల్ ఆఫ్ ఇండియా) వాళ్ళు ఇచ్చిన రిపోర్టు. రాష్ట్ర అప్పులు దాదాపు 8 లక్షల కోట్లు, దొరికితే అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ, దొరక్కపోతే ప్రభుత్వ భవనాలు, పార్క్ లు తనఖా పెట్టి అప్పులు తీసుకొచ్చి నవరత్నాల పేరుతో ఓటు బ్యాంకింగ్ పథకాలకు ఇవ్వడం ఆర్థిక వ్యవస్థను చంపడమే. బడ్జెట్ లో పెట్టకుండా ఖర్చు చేయడం, కార్పొరేషన్ పేర్లతో అప్పులు చేయడం, కేంద్రం నుండి వచ్చే గ్రాంట్ లు మళ్ళించడం. అయితే తన పేరు లేకుంటే తండ్రి పేర్లు పెట్టుకుని పంచడం. ఇదేనా ఒక నాయకుడిగా చేయాల్సింది? స్వయంగా ఒక వ్యాపార వేత్త అయిన జగన్ రెడ్డి గారు రాష్ట్రాన్ని మాత్రం ఎందుకు పాతాళంలోకి నెడుతున్నారు? 2004లో అప్పుల్లో ఉన్న జగన్ రెడ్డి గారు 2009 చివరికి వేలకోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని అభివృద్ధి చేసినట్లు రాష్ట్రాన్ని మాత్రం ఎందుకు అప్పుల్లో ముంచుతున్నారు అన్నది ఆయనే చెప్పాలి.

రోడ్డు పక్కన టీ అమ్ముకునే వాళ్ళు కూడా డిజిటల్ పేమెంట్ లు వాడుతుంటే కొన్ని వేల కోట్లు వ్యాపారం అయిన మద్యం దుకాణాల్లో ఎందుకు డిజిటల్ పేమెంట్ లు పెట్టలేదు? పైగా ప్రభుత్వమే ఆ మద్యాన్ని అమ్ముతున్నది కూడా. పారదర్శకత ఎక్కడ? చెప్పుకుంటూ పోతే ఒకటా రెండా కోకొల్లలు. నిజమైన నాయకుడికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే అభిమతంగా ఉంటుంది. అధికారం కోసం ఓట్ల కోసం ఓటర్లను ఆకట్టుకునే పథకాలు పెట్టి ఒకచేత్తో నేరుగా ఇచ్చి, ఇంకో చేత్తో వారికే తెలియకుండా లాక్కోవడం రాజకీయ నాయకుడి లక్షణం. ఈ లక్షణాలు జగన్ రెడ్డి గారు పుణికి పుచ్చుకున్నారు. ఏ రాష్ట్రానికైనా, దేశానికైనా మౌలిక సదుపాయాలు చాలా అవసరం. రైల్వే వారు కొత్త రైల్వే లైన్ వేస్తాము, రాష్ట్రం నుండి మీ వాట మీరు ఇవ్వండి అని అడిగితే ఇవ్వలేను దుస్థితిలో ఉంది ఆంధ్రప్రదేశ్. విశ్వవిద్యాలయ నిర్వహణ, జీతాల కోసం డిపాజిట్ చేసిన డబ్బును కూడా రాష్ట్ర ప్రభుత్వం మళ్ళించడం ఎక్కడ చూడనిది. అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టాలంటే నిజాయితీగా, నిబద్ధత ఉన్న నాయకులు అవసరం. కేవలం అధికారం కోసమే ప్రాకులాడే వారిని ఎన్నుకుంటే పాలన ఇలానే ఉంటుంది. ఆర్థికాభివృద్ధి లేని సంక్షేమం ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ లాంటి, నిబద్ధత, నిజాయితీ ఉన్న వారు రాష్ట్రానికి అత్యంత అవసరం. ఇసుక పాలసీ వలన 75 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడితే డొక్కా సీతమ్మ పేరుతో అన్నం పెట్టాడు. కరోనా విలయతాండవం చేస్తున్న తరుణంలో 800+ ఆక్సిజన్ సిలిండర్లు ఆయన పేరు మీద విరాళం ఇచ్చారు. ఇప్పుడు కూడా 3000 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుని చనిపోతే వారికి 30 కోట్లు పైగా సినిమాల ద్వారా సంపాదించిన డబ్బుతో సాయం చెయ్యడం అనేది గొప్ప విషయం. ఓ ప్రభుత్వం చేయని పని ఓ వ్యక్తి చేస్తున్నాడు, అలాంటి వ్యక్తికి అధికారం ఇస్తే ఇంకెంత చేస్తారో అనే విషయం ఆలోచించాలి. తనతోపాటు నడిచే క్రియాశీలక కార్యకర్తలకు సొంతంగా 5 లక్షలు భీమా చేస్తున్నాడు. కార్యకర్తల విషయంలోనే ఇంత భరోసా ఇస్తూ ఆలోచించే వ్యక్తి రాష్ట్ర ప్రజల గురించి ఎంత ఆలోచిస్తాడు. ఎంత చేయగలడో ఆలోచించుకోవాలి.

#Written By

ట్విట్టర్ ఐడి : @BhagathChegu

# జనసేన పార్టీలోకి చేరిన చేనేత కుటుంబాలు

**ధర్మవరం, (జనస్వరం)** : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని వివిధ వార్డులకు సంబంధించి 35 చేనేత కుటుంబాలు చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ చేనేత కార్మికులకు కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని చేనేత వ్యవస్థను పటిష్టం చేసేంతవరకు నిరంతరం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చి అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, నత్తి శ్రీరామ్ రెడ్డి ( మాజీ స్టోర్ డీలర్ ) పోతిరెడ్డి



శ్రీనాథ్ రెడ్డి, బిల్లే లోకేష్, పామిశెట్టి నీల కృష్ణ, పల్లపు రమణ, పల్ల నరసింహ దాస్, ఎర్రాజోడు రామంజి, అంకే.మోహన్, పామిశెట్టి రవి, దాసరి ఉదయ్ కుమార్, బాదూల్ల, పెనుకొండ కట్టింటి మురళి, ఉమ్మడి మల్లికార్జున, పామిశెట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే పవనన్న షణ్ముఖ వ్యూహం

**ఆత్మకూరు, (జనస్వరం)** : ఆత్మకూరు నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 7వ రోజున వెంకట్రావుపల్లిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలుకరించి సమస్యల అధ్యయనం చేసిన నలిశెట్టి శ్రీధర్ ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ రూపొందించిన షణ్ముఖ వ్యూహాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్తున్నాం అని తెలిపారు. ప్రజలందరి



ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాబోతున్నారని, పవనన్న ప్రభుత్వంలో షణ్ముఖ వ్యూహంలోని ప్రణాళికలు అమలుపరుస్తాం అని అన్నారు. యువతకు రుణ సాయం, మహిళలకు భద్రత, రైతులకు భరోసా షణ్ముఖ వ్యూహంలో ముఖ్య అంశాలని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల జీవన పరిస్థితుల్లో మార్పులు తీసుకురావడం, విద్యావ్యవస్థలో సంస్కరణల ప్రణాళికలను పవన్ కళ్యాణ్ గారు రూపొందిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలందరు పవన్ కళ్యాణ్ గారికి అండగా నిలవాలని ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు చంద్ర, వంశీ, సురేష్, ప్రసాద్, అరవింద్, అనిల్, నాగరాజు, భాను కిరణ్, తిరుమల, పవన్, శ్రీహరి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో లేని ఆర్టీసీ బస్సులు, టూరిస్టులకు ప్రత్యేక బస్సులు ఎందుకు?

**అరకు ( జనస్వరం )** : టూరిస్టు బస్సుకి "గిరిగ్రామ దర్శిని" పేరు ఎందుకు ? గిరిజనులకు గిరిజన గ్రామాల్లో ఆర్టీసీ బస్సు వేశారా అంటూ జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో బస్సులు లేక ప్రైవేటు వాహనాల్లో ఆధారపడుతున్న గిరిజనులు లోతేరు, బస్కి గుంట, సీమా, సోవ్వ లాంటి ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గిరిజనులు అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న స్పందించే నాధుడే లేడు. టూరిజం ద్వారా కోట్లు రూపాయలు ఆదాయం వస్తున్న గిరిజన ప్రాంతాల్లో టూరిస్టులు తిరిగే ప్రాంతాల్లో రోడ్లు బాగుచేయరు టూరిజం వల్ల వచ్చే ఆదాయం పంచాయితీ అభివృద్ధికి టూరిజం ఏటా ఎంత ఇస్తుందని ప్రశ్నించారు.




గిరిజన ప్రాంతాల్లో ఏటా కోట్ల రూపాయలు వస్తుంది. టూరిజం పేరుతో రోజు ఎన్నో బస్సులు నడిపిస్తున్నారు ఈ బస్సు గిరి గ్రామ దర్శిని అంటూ టూరిస్టులు కోసం ప్రజాధనం ఎందుకు వృధా చేస్తున్నారు టూరిస్టులకు బస్సు పెట్టి అన్ని చూపిస్తున్నారు. గిరిజన గ్రామాల్లో బస్సు సౌకర్యం ఎందుకు కల్పించట్లేదు ?? టూరిస్టులు మీద ఉన్న ప్రేమ గిరిజనుల మీదా లేదా అని అన్నారు. గిరిజనులు ప్రైవేటు వాహనాలే దిక్కు... ముందు గిరిజన ప్రాంతాల్లో బస్సు సౌకర్యం కల్పించండి. టూరిజంలో వచ్చే ఆదాయం పంచాయితీలకు ఖర్చుపెట్టండి. టూరిస్టుల కోసం బస్సులు, లాడ్జి హోటల్ లు కడితే వాళ్లకు మాత్రమే ఉపయోగం. గిరిజన గ్రామాల్లో అభివృద్ధికి బస్సు సౌకర్యం కల్పించడానికి అధికారులు కృషి చేయాలి అంటూ మాదాల శ్రీరాములు డిమాండ్ చేసారు.

# పశుసంరక్షణ శాఖ అధికారులకు వినతిపత్రం అందించిన జనసేన నాయకులు రామ శ్రీనివాస్

**రాజంపేట ( జనస్వరం )** : పశువులను పట్టి పీడిస్తున్న మహమ్మారి పట్ల పాడి పశువులకు లంపీ చర్మ వ్యాధి ఇప్పుడు డేంజర్ బెల్ మోగిస్తుందని జనసేన నాయకులు రామ శ్రీనివాస్ అన్నారు. దేశవ్యాప్తంగా ఈ వ్యాధి సోకి చాలా రాష్ట్రాల్లో వేల, లక్షల పశువులు మరణించాయన్నారు. పలు విధాలుగా చాలా రకాల లక్షణాలు ఉన్నాయని, జిల్లాలో అలాంటి వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాడానికి, అలానే ఇతర ప్రాంతాల నుంచి రైతులు సంతలకు తీసుకెళ్లేటప్పుడు సంబంధిత అధికారులు ద్వారా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయిలో అధికారుల ద్వారా రైతులకు అవగాహన సదస్సులు లాంటి కార్యక్రమాలు విరివిగా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసి ప్రతిఒక్కరికి తెలిసేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. పశుసంరక్షణ శాఖ అధికారులకు వినతిపత్రం అందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## నాలోస్వరం

# ప్రజాస్వామ్యమా ?? నియంతృత్వమా ??

ప్రజల చేత ప్రజలు కొరకు రూపొందించుకున్న ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వం అంటూ బాల్యంలో పుస్తకాలలో చదువుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం యొక్క విలువ దాని ప్రభావం భారత రాజకీయ వ్యవస్థలో ఎంత ఉందో అని మురిసిపోయే వాళ్ళం. స్వార్ధం పెట్రేగిపోతున్న నేటి రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తుంది. ఎక్కడ చూసినా కుట్రలు, కుతంత్రాలు కనిపిస్తున్నాయని అనడంలో సందేహం లేదు. దీనికి కారణం మారిన రాజకీయం నాయకులు ఆలోచన ధోరణి లేదా అధికారులు అనేది కొందరికి మాత్రమే శాశ్వతం అనే భ్రమ. అధికారం కొందరికి సొత్తు అనుకుంటూ ప్రజాస్వామ్యాన్ని మసకబారుస్తూ నియంత పోకడను అవలంబిస్తున్నారు... ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రేపటి తరాల భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేసి ప్రజా సమస్యల పట్ల కనీస అవగాహన లేకుండా అధికారమే పరమావధిగా, పదవుల కోసము సాంకేతికంగా అమలు కానీ హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చాక వాటి అమలు కోసం కృషి చేయడం కాదు కదా వాటి ఊసే ఎత్తడం లేదు అంటే నేటి రాజకీయ వ్యవస్థ ఎంత నిర్లక్ష్య ధోరణిలో ఉందో అర్ధమవుతుంది... వాటిని నెరవేర్చమని ప్రశ్నించే గొంతులను కూడా నొక్కే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేస్తున్నాయి అంటే నేటి ప్రభుత్వాలు ప్రజాస్వామ్య విలువలను ఏ విధంగా పాతాళంలోకి తొక్కి వేస్తున్నాయో అర్ధం చేసుకోవచ్చు. మరి ముఖ్యంగా చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్లో జగన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును చూస్తుంటే అసలు ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్యం ఉందా? లేక నియంత ప్రభుత్వ నడుస్తుందా? అనిపిస్తుంది. అధికారంలోకి రాకముందు ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ కావాలి అంటూ నేను విన్నాను- నేను ఉన్నాను. అంటూ ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చడానికి ప్రయత్నాలు చేయకపోవడమే కాకుండా తమ హక్కులు పోరాడుతున్న ఉద్యోగులను, నిరుద్యోగులను, రైతులను తమ ఆధిపత్య, నియంతృత్వ ధోరణితో ఉద్యమాలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. బాబు వస్తే జాబు అంటూ గత ప్రభుత్వం యువతను మోసం చేసే అధికారంలోకి వచ్చాక ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల తరవాత క్యాలెండర్ విడుదల చేయడం, కుటుంబాలను వదిలి కోచింగ్ సెంటర్లలో మగ్గుతున్న నిరుద్యోగుల ఆశలపై ఏ విధంగా నీళ్లు చల్లారో, రోడ్డున పడ్డ తమ ఆశయాలను, ఆశలను ప్రశ్నించిన నిరుద్యోగులపై ఏ విధంగా కేసులు పెట్టారో వారిని ఏ విధంగా బెదిరించారు అందరికీ తెలిసినా విషయమే.

అధికారంలోకి వచ్చినా వారం రోజుల్లో CPS రద్దు చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి అధికారంలో వచ్చిన మూడు సంవత్సరాలకు కూడా చేయలేదు కదా CPS రద్దు కోసం పోరాటం చేస్తున్న ఉద్యోగ సంఘ నాయకులను, ఉద్యోగులను ఎంత మానసిక వేదనకు గురి చేశారో ఏ విధంగా ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారు తెలిసిన విషయమే. ఉద్యోగులతో, సంఘ నాయకులతో చర్చించకుండా పరిష్కార మార్గాన్ని చూపకుండా పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ఉద్యోగస్తుల ఇంటికి పోలీసులను పంపించడం, ఉద్యమంలో పాల్గొంటే ఆరు నెలల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా అంటూ నోటీసులు ఇవ్వడం, నేరస్తులుగా ఉద్యోగస్తులను రాత్రుళ్ళు పోలీస్ స్టేషన్కు రప్పించుకొని కూర్చోబెట్టడం సంతకాలు పెట్టించుకోవడం లాంటి పరిస్థితులను గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్లో విజృంభిస్తున్న నియంతృత్వ పాలనని చూస్తూనే ఉన్నాం.

ఏదేమైనాప్పటికీ ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు అధికార యంత్రాంగాలు వారి హక్కులను కాలరాయడానికి పనిచేస్తున్నాయంటే మార్పు రావాల్సింది వ్యవస్థల్లోన రాజకీయ నాయకుల్లోనా లేక ప్రజల్లోనా అనే ప్రశ్న ప్రశ్నార్ధకంగా మారుతుంది. ప్రశ్నించే గొంతుకను బొక్కి వేసే ప్రయత్నం చేస్తే ఈనాడు నిలువరించ గలము ఏమో కానీ శాశ్వతంగా ఈ నియంతృత్వ ధోరణి, వైఖరి గెలుస్తుందని చెప్పలేము. ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా సమాధానం చెప్పే రోజు వస్తుందని ఆంధ్రప్రదేశ్లోని జగన్ రెడ్డి ప్రభుత్వమే కాదు ప్రజల చేత ఎన్నుకొన్న ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వం అయినా తమ నియంతృత్వ పోకడలకు తగిన మూల్యం చెల్లించాలి అనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మినీ బైపాస్ బ్రిడ్జ్ నిర్మాణం జాప్యంపై నెల్లూరు జనసేన నాయకుల ఆందోళన

**నెల్లూరు ( జనస్వరం )** : 365 రోజులు కౌంట్ డౌన్ బోర్డు ఒకటి పెట్టారు. రెండు సంవత్సరాలు పైన కావస్తున్నా మినీ బైపాస్ బ్రిడ్జ్ నిర్మాణం జాప్యం జరుగుతూ, నత్త నడకన సాగుతోందని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ముత్తుకూరు జంక్షన్లో బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న జాప్యం ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజల ఉద్దేశించి జనసేన పార్టీ తరుపున ఆందోళన కార్యక్రమం చేపట్టామన్నారు. జగన్మోహన్ రెడ్డి ముద్దుల మీద ముద్దులు పెట్టి ఇప్పుడు గెలిచిన తర్వాత ప్రజలను మోసం చేసి గుద్దులు మీద గుద్దులు గుద్దుతున్నారు. ప్రజల పొట్ట కొడుతున్నాడు అనిపిస్తుంది ఎందుకంటే అవగాహన లేని ఈ వైసీపీ పరిపాలన తో ఎక్కడ చూసినా కష్టాలు కన్నీళ్లు అసలు ఈ అవగాహన లేని పాలన లో మన రాష్ట్రానికి రాజధాని ఏది అని చెప్పలేకపోతున్నాం. పరిశ్రమలు రావట్లేదు ప్రజలకు ఇష్టం వచ్చినట్లు పన్నులు ఇంటి పన్ను, చెత్త పన్ను,నీటి పన్ను, ఆ పన్ను ఈ పన్ను అని వేస్తున్నారు. వర్షాకాలంలో అప్పుడు వర్షం ఇళ్లలో నీరు చేరుతాయి. డ్రైనేజీలు పొంగిపొర్లుతాయి, ఎక్కడ చూసినా దోమలు, దీనివల్ల ఎక్కడ చూసినా విషజ్వరాలు వస్తున్నాయి. అంటే అవగాహన లేని పరిపాలన ఎంత భయంకరంగా ఉందంటే.. ఉద్యోగస్తులు కూడా సరిగ్గా జీతాలు ఇవ్వటం లేదు రైతులకు ఎక్కడ కూడా గిట్టుబాటు ధరలు లేవు ఉపాధి అవకాశాలు లేవన్నారు. ఎక్కడ అభివృద్ధి లేదు ఎవరికి బిల్స్ ఇవ్వడం లేదు రోడ్లు చూస్తే అధ్వాన్న పరిస్థితిలో ఎక్కడ చూసినా గుంతలు ఉన్నాయి.

నెల్లూరు నగర లో చూసుకున్నట్లయితే ముఖ్యమైన సెంటర్ ముత్తుకూరు గేట్ జంక్షన్ రామలింగాపురం మినీ బైపాస్ బ్రిడ్జ్ చూసుకున్నట్లయితే దాదాపు రెండు సంవత్సరాల నుంచి జాప్యం చేస్తూ నత్త నడకన సాగుతుంది. కౌంట్ డౌన్ బోర్డు 365 రోజులు అంటూ ఒకటి పెట్టారు దాన్ని కూడా తీసేశారు అవగాహన లేని పరిపాలన వల్ల, ఈ ప్రజా ప్రతినిధులు తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వలన ఒక అడ్మినిస్ట్రేషన్ అంటేఏంటోతెలియకపోవడంవలనప్రజలుచాలాఇబ్బందిపడుతున్నారు. సిటీలో బ్రిడ్జి కడుతున్నాం ఈ బ్రిడ్జికి కి లేయర్లు వేయాలంటూ అవగాహన లేకుండా అన్ని దారులు మూసివేసి కనీసం డైవర్షన్స్ బోర్డ్స్ కూడా సరిగా పెట్టకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎక్కడెక్కడ నుంచో ఊర్ల నుంచి వచ్చేవాళ్ళు కానివ్వండి,నెల్లూరు నగరంలో ఉండేటటువంటి వాళ్లు కానివ్వండి ఎక్కడికెళ్లాలన్నా ఎట్నించాలన్నా దారి తెలియక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పిల్లల్ని స్కూల్ కి తీసుకువెళ్లాలన్నా, ఉద్యోగస్తులు ఉద్యోగాలకు వెల్లలన్నా,వ్యాపారస్తులు వాళ్ళ వ్యాపారాలు చూసుకోవడానికి వెళ్లాలన్నా, పెద్దవారు హాస్పిటల్ కి వెళ్ళాలి అన్నా, చాలా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే ఇది నెల్లూరులో ఒక మేజర్ జంక్షన్, నెల్లూరులో. ఇలాంటి జంక్షన్ వీరు అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మూసివేయడం మేము జనసేన పార్టీ నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మీరు అవగాహనతో అన్నీ సేఫ్టీ మెజర్స్ తీసుకొని రాత్రి వేళలో పని చేసుకుంటూ పగలు వాళ్ళకి ఇబ్బంది లేకుండా సురక్షితంగా బ్రిడ్జి నిర్మాణం జరగాలని కోరుకుంటున్నాం. దీనివల్ల ఒకరు కాదు ఇద్దరు కాదు అనేక మంది చాలా ఇబ్బంది పడుతున్నారు వాళ్ళు



కంప్లైంట్ చేస్తున్నారు ఆటో కార్మికులు కానివ్వండి, టూ వీలర్స్ వెహికల్ లో వెళ్లే వాళ్ళు గాని,కారులో వెళ్లేవారు గాని, ఎటు వెళ్లాలి అనేది కూడా వాళ్లకి అర్థం కావట్లేదు. ఈరోజు మనం ముత్తుకూరు నుంచి సిటీలోకి వెళ్లాలంటే మొత్తం హైవే నుంచి తిరుక్కొని వెళ్ళాలి ఇస్కాన్ సిటీ దగ్గర తవ్వేసున్నారు, హరినాథ పురం రోడ్డు అంతా గోతులున్నాయి, ఆ రోడ్లో రాలేకపోతున్నారు. ఇప్పుడు బాలాజీ నగర్ నుంచి రావాలన్నా చాలా ప్రాబ్లం అయిపోతుంది అసలు ఎక్కడికి ఎవర్ని అడిగి వెళ్లాలనేది కూడా అర్థం కావట్లేదు. కనీసం కామన్ సెన్స్ ఎక్కడైనా సిటీలో బ్రిడ్జి కట్టేటప్పుడు ఆపేటప్పుడు ప్రజలకు ముందుగానే అవగాహన కల్పిస్తారు ఈ రోడ్ల వల్ల ఎటు నుంచి వెళ్లాలనేది నోటీసు బోర్డు లాంటి వాటి ద్వారా తెలియజేస్తారు. అవేమీ లేదు ఎక్కడ చూసినా ఒక్క డైవర్షన్ బోర్డు కూడా లేదు సరిగ్గా ఈ డైవర్షన్ లో ఈ రూట్ కి వెళ్ళాలా అని ఒక అవగాహన లేదు.

ఈ అవగాహన లేని పరిపాలన వల్ల ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో ఒకసారి మీరు ఆలోచించండి. నిజంగా ఈ వైసిపి ప్రభుత్వం వచ్చినప్పుడు ఎక్కడ చూసినా కష్టాలు కన్నీళ్లు అసలు ప్రజల బాధలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది. ఎన్నో వాగ్దానాలు చేశారు ఎన్నో హామీలు ఇచ్చారు అవన్నీ గాలికి వదిలేసారు. ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోవడం లేదు. ప్రజలు నిజంగా ఎంతో బాధపడుతున్నారు ఎందుకు అనవసరంగా వీళ్ళకి ఓట్లు వేసాము అన్ని నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. ప్రజలు కూడా ఒక్కసారి ఆలోచించండి ఎన్ని మాయ మాటలు చెప్పిన ఈసారి వైసీపీ ప్రభుత్వం నమ్మే సిచ్యుయేషన్ లో ప్రజలు కూడా లేమని వాళ్లే తెలియజేస్తున్నారు.

అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఒక్క సమస్యపై జనసేన పార్టీ బలంగా పోరాడుతుంది ఈ బ్రిడ్జి కూడా తొందరగా పూర్తి చేసి ప్రజలకు కూడా ఒక ఆల్టర్నేటివ్ తొందరగా చూపించాలని మేము కోరుకుంటున్నాం. ఎందుకంటే ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు, ఈ బ్రిడ్జి నిర్మాణం అని చెప్పి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏం నిర్మాణం జరగలేదు. దీన్నిబట్టి మీరు కూడా అర్థం చేసుకోవాలి ఈ అవగాహన లేని పాలన వల్ల ఎంత ఇబ్బందులు పడతామనేది, ప్రజలు కూడా తప్పకుండా ఆలోచించాలి అని జనసేన పార్టీ తరఫున కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన పట్టణ అధ్యక్షులు సుజయ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఆలియా, ప్రశాంత్ గౌడ్, పట్టణ కమిటీ సభ్యులు సుల్తాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు తీసేసారు : కేతంరెడ్డి వినోద్ రెడ్డి

నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 123వ రోజున 50వ డివిజన్ రంగనాయకులపేట లోని ఉప్పరపాలెంలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజాసమస్యల అధ్యయనం చేసి ఆ సమస్యల పట్ల పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు 30 కుటుంబాల వరకు మునిసిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల కుటుంబాలు ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు తీసేయడంతో అరకొర జీతాలతో తమ జీవితాలు అగమ్యగోచరంగా మారాయన్నారు. ఇంజనీరింగ్ చదివే తమ కుమారుని చదువు నిమిత్తం ఏడాదికి సుమారు లక్ష రూపాయలు ఖర్చు అవుతోందని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన కారణంగా తన కుమారునికి ఫీజు రీయింబర్స్ మెంట్ రావట్లేదని దీంతో ఏడాది సంపాదన మొత్తం కుమారుని చదువుకే ఖర్చవుతోందని ఓ తండ్రి కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీగా పని చేసుకుని కుటుంబాలను చూసుకునే వారికి వైసీపీ ప్రభుత్వంలో పథకాలు దక్కట్లేదని, అనర్హులకు ఉచితాలు అందుతున్నాయని వాపోయారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ గారే అని, పవనన్న ప్రభుత్వంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ఇచ్చి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇస్తామని, ప్రభుత్వ పథకాలను ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకుని అర్హులందరికీ ఇస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడుగులలో నా సేన కోసం నా వంతు పోస్టర్ ఆవిష్కరణ



**మాడుగుల, (జనస్వరం)** : మాడుగుల నియోజకవర్గం జనసేనపార్టీ కార్యాలయం చీడికాడలో జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “నా సేన కోసం నా వంతు” అను కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విస్తృతం చేయడం కోసం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. పార్టీ ప్రారంభం నుంచి పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ తన యొక్క సొంత డబ్బుతో పార్టీని బలోపేతం చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు, ఈమధ్య చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంను తన యొక్క సొంత నిధులతో చేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క జన సైనికుడును భాగస్వామ్యం చేస్తూ పార్టీ బలోపేతానికి, పార్టీ చేపట్టిన సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని పార్టీనీ ప్రజలకు మరింత చేరువయ్యే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యార్హతతో సంబంధం లేకుండా పెళ్లి కానుక ఇవ్వాలి



బాపట్ల ( జనస్వరం ) : బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ గత ప్రభుత్వం చదువుతో సంబంధం లేకుండా పెళ్లి చేసుకున్న వారికి పెళ్ళికానుక ఇవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని పత్రికా ముఖంగా అడిగారు. 2022 అక్టోబర్ 1 నుంచి పెళ్ళికానుక ఇస్తానని, ఆ ఒక్క పెళ్లి పదో తరగతి పాస్ అయితేనే ఇస్తానని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. 2019 ఎలక్షన్ తర్వాత పెళ్లి చేసుకున్న దివ్యాంగుల అందరికీ చదువుతో సంబంధం లేకుండా పెళ్లి కానుక ఇవ్వాలని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంది వెంకట్ రెడ్డి, దేవి రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 19వ రోజు కాకంధ్యం గ్రామంలో జనంతో – జనసేన కార్యక్రమం

శ్రీకాకుళం ( జనస్వరం ) : ఆముదాలవలస నియోజకవర్గం, కాకంధ్యం గ్రామంలో 19వ రోజు జనసేన నాయకులు కొత్తకోట. నాగేంద్ర, కోరుకొండ. మల్లేశ్వరావు, సిక్కోలు. విక్రమ్(ఎంపీటీసీ) ఆధ్వర్యంలో జనంతో_జనసేన కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఇంటి ఇంటికి సిద్ధాంతాలు జనసేనపార్టీ అధినేతచేసినఆర్థికసహాయాలుమరియుసేవాకార్యక్రమలుప్రజలకుపేపర్రూపంలో ఇస్తూ చక్కగా వివరించడం జరిగింది. గ్రామంలో మామిడి.కృష్ణమూర్తి(మాజీ సర్పంచ్) గారు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మామిడి. కృష్ణ మూర్తి గారు(మాజీ సర్పంచ్) ,సైరిగాపు. సంతోష్ నాయుడు, మోహన్చొ క్కర, ప్రదీప్ మరియు గ్రామ ప్రజలు పాల్గోన్నారు..

## రోడ్లు దుస్థితి పై మహా దీక్ష చేపట్టిన రాజాం జనసేన నాయకులు

**రాజాం, (జనస్వరం)** : రాజాం నియోజకవర్గంలోని రోడ్లు దుస్థితి పై రాజాం నియోజకవర్గం జనసేన నాయకులు ఎన్ని. రాజు ఆధ్వర్యంలో రోడ్లు వెయ్యండి – ప్రజలు ప్రాణాలు కాపాడండి అంటూ సంఘీభావ దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస నియోజకవర్గ ఎంపీటీసీ సిక్కోలు.విక్రమ్ పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రధానరహదారులు,అంతర్గతరోడ్లుతీవ్రంగాదెబ్బతినిగోతులమయంగామారాయని తెలియజేసారు. ప్రజలు గోతులు పడ్డ రోడ్ల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేయించి అవసరమైన ప్రతి ప్రాంతం నందు నూతన రోడ్ల నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జిల్లా నియోజకవర్గ నాయకులు దీక్షలో పాల్గొన్నారు.



## దళిత కమిషనర్‌ని బదిలీ చేయడం అన్యాయం - విశాఖ జనసేన కార్పొరేటర్లు



**విశాఖపట్నం, (జనస్వరం)** : జీవిఎంసిలో నిజాయితీగా పనిచేస్తున్న దళిత కమిషనర్ లక్ష్మీ (ఐ ఏ ఎస్) రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా బదిలీ చేసిందని జనసేన కార్పొరేటర్లు మండిపడ్డారు. గురువారం జనసేన ఫ్లోర్ లీడర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో 22 వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ వైసిపి విశాఖ ఎంపీ హై గ్రీవ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వకపోవడం, రుషి కొండ టూరిజం ప్రాజెక్టు నిర్మాణాలకు అనుమతులు నిరాకరించడంతోనే కమిషనర్ ని బదిలీకి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. వైసిపి పార్టీకి ఎన్నికల నిధి విశాఖ ఎంపీ సత్యనారాయణ 9 కోట్లు ఇచ్చారని, హై గ్రీవ కోటిన్నర పార్టీ ఫండ్ ఇవ్వడంతోనే వారికి అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వం పట్టుబట్టడం ఎంతవరకు సమంజసం అని ముత్యాలు ప్రశ్నించారు. ఎంత పెద్ద జీవీఎంసీ కి కన్వర్ట్ ఐఏఎస్ అధికారిని నియమించడం సరైందికాదన్నారు. జీవిఎంసిలో నలుగురు షాడో మేయర్లుగా తయారై జీవీఎంసీ నిధుల్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. దోచుకోవడం, దండుకోవడం అలవాటుగా మారిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భీశెట్టి వసంత లక్ష్మి, దల్లి గోవింద రెడ్డి పాల్గొన్నారు.

## నాసేనకోసం నావంతు కార్యక్రమానికి సహకరించండి




**విజయనగరం, (జనస్వరం)** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన నాసేన కోసం నావంతు కార్యక్రమానికి ప్రతీ ఒక్క జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు సహకరించాలని జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు కోరారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన కార్యాలయంలో శనివారం ఉదయం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక సంకల్పంతో జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి తన కష్టార్జితాన్ని ధారపోసి ఇటు పార్టీని పటిష్టపరుస్తూ, అటు ప్రజలకు, రైతులకు, ఆపదలో ఉన్న జనసైనికులకు, ప్రజలకు ఆర్థికంగా ఎంతో యెనలేని సహాయం చేస్తున్న పవన్ కళ్యాణ్ భారతదేశంలో బహుజనుల ఆరాధ్య దైవం కాన్షీరాం తరువాత పార్టీ మరింత బలపడేందుకు, ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మరింత సేవచేసేందుకు, వారిని భాగస్వామ్యం చేసేందుకు పార్టీ విరాళాన్ని కోరిన పవన్ కళ్యాణ్ కు మనమంతా అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పది రూపాయలనుండి ఎంతైనా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన 7788040505 ఈనెంబర్ కు ఫోన్ పే, పేటిఎం, గూగుల్ ప్రక్రియ ద్వారా సులభంగా విరాళం అందించవచ్చని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి రామచంద్రరాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు) పాల్గొన్నారు.

## దుర్గంధభరితంగా ఉప్పరపాలెం : పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం)** : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 124వ రోజున 50వ డివిజన్ రంగనాయకులపేటలోని ఉప్పరపాలెంలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజాసమస్యల అధ్యయనం చేసి ఆ సమస్యల పట్ల పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పరపాలెంలో పారిశుధ్య నిర్వహణ లోపభూయిష్టంగా ఉందన్నారు. వీధుల్లో చెత్త చెదారాలు పేరుకుపోయి ఉన్నాయని, సైడు కాలువలు పూడిక తీత లేక, డ్రైనేజీ వ్యవస్థతో సరైన అనుసంధానం లేక దుర్గంధభరితంగా ఉన్నాయన్నారు. రాత్రయితే దోమలు స్వైర విహారం చేస్తున్నాయని అన్నారు. నగరంలో ఇప్పటికే డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాల సంఖ్య పెరుగుతోందని, పారిశుద్ధ్య నిర్వహణ అధికారులు సరైన చర్యలు చేపట్టకపోతే జ్వరాలు మరింతగా ప్రబలే అవకాశం ఉందన్నారు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించిన " అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ "



**విజయనగరం, (జనస్వరం)** : అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 42వ డివిజన్ పరిధిలోఉన్న అయ్యన్నపేట ఎస్సీ కాలనీలో శుక్రవారం ఉదయం వైద్యశిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 ఎలక్ట్ గవర్నర్ కర్రోతు సత్యం, జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ కాలానుగుణమైన వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో వేడి వేడి ఆహార పానీయాలు సేవిస్తూ, అహరనియమాలపట్ల జాగ్రత్తలు పాటిస్తే అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. వైద్య శిబిరాన్ని నిర్వహించిన క్లబ్ సభ్యులను వారు అభినందించారు. పీ.జీ.స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో సుమారు వందమందికి తనిఖీలు నిర్వించి, అవసరమైన రోగులకు మందులను ఇచ్చి, వైద్యసేవలను వినియోగించుకున్న ఈ శిబిరానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ సుందరరావు, పి.ఆర్.ఓ. అభిషేక్, కిరణ్ సేవలందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోయ్యాన లక్ష్మణ్ యాదవ్, సభ్యులు రవి, బాబురావు, చిన్ని, అప్పారావు, ఆనంద్ పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి మాటలు విని విని ప్రజలు విసుగెత్తిపోయారు : నలిశెట్టి శ్రీధర్



ఆత్మకూరు, (జనస్వరం) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయాలన్న లక్ష్యంతో మొదలుపెట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమం ఈరోజు ఆత్మకూరు నియోజకవర్గంలో 6 వ రోజుకు చేరుకుంది. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డు వెంకట్రావుపల్లిలో ఈరోజు పర్యటించడం జరిగింది. రోడ్లు, డ్రైనేజీ, మంచి నీళ్ళు మొదలగు ప్రాథమిక సౌకర్యాలు కూడా లేని ఈ ప్రాంతంలో ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మంచి మనసున్న పవన్ కళ్యాణ్ ని ము ఖ్య మం త్రి ని చే సు కుం దా మ ని ప్రజల సమస్యలన్నీ తీర్చగల శక్తి ఒక పవన్ కళ్యాణ్ కి మాత్రమే ఉన్నదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దాడి భాను కిరణ్, రాకేష్, వంశీ, చంద్ర, అనిల్, సురేష్, వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో ప్రశ్నార్థకంగా మారిన యువత భవిష్యత్తు

**సూళ్లూరుపేట, (జనస్వరం)** : దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామంలో జనసేనపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో 40వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జనసేన షణ్ముఖ వ్యూహం, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేయనున్న మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీని ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మూడున్నరేళ్ళ పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తెచ్చింది లేదు. ఒక్క రూపాయి పెట్టుబడి పెట్టింది లేదు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల ఊసే లేదని పేర్కొన్నారు. అలాగే ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత వైసిపి ప్రభుత్వంలో నిర్వీర్యం అయిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నోటిఫికేషన్లు, పరిశ్రమల స్థాపన లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. యువతకు ఉజ్వలమైన భవిష్యత్తు కల్పించాలంటే చిత్తశుద్ధి కలిగిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమతుందన్నారు. అలాంటి పవన్ కళ్యాణ్‌కి యువత బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఏడాది జాబ్ కేలండర్ ద్వారా నిరుద్యోగ యువతకు లక్షలాది ఉద్యోగాల భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తూతూ మంత్రంగా ఉద్యోగాలను ప్రకటించి చేతులు దులుపుకొంటున్నారు. 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే అని ఆర్భాటపు ప్రచారాలు చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమలో అమలు చేయకపోగా పక్క రాష్ట్రాల వారు స్థానికత పేరుతో ఏపీ యువతను తరిమేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం కళ్లు తెరిచి యువత భవిష్యత్తుపై దృష్టి సారించి ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో నిరుద్యోగ యువత ఆగ్రహానికి బలికాక తప్పదన్నారు.



## జగ్గయ్యపేట సమస్యలను నాదెండ్ల మనోహర్ గారికి వివరించిన జనసేన



జగ్గయ్యపేట ( జనస్వరం ) : ఉమ్మడి కృష్ణా జిల్లా నందిగామ నియోజకవర్గంలో జనసేన పార్టీ PAC చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారి పర్యటనలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన తరుపున జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ వారి మిత్ర బృదం కలిసి మనోహర్ గారికి ఘన స్వాగతం తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత వారం కిందట జగ్గయ్యపేట లో జరిగిన సంఘటన గురించి వారికి వివరించటం జరిగింది అని, ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యంలో దారుణమైన చర్య అని, ఇందులో వెనుక తిరిగేది ఉండదని, తప్పకుండా జగ్గయ్యపేట పర్యటన ఉంటుందని స్వయంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారే వచ్చి మాట్లాడతారని తెలపటం జరిగిందని కిషోర్ కుమార్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు బొలియసెట్టి శ్రీకాంత్, వీరమహిళ విభాగం అధ్యక్షురాలు రావి సౌజన్య, జనసైనికులు త్రిశాంత్, అరవింద్, నరేష్, నాగేంద్ర, కేదార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో పేదలు బహిర్భూమికి వెళ్లాల్సి వస్తోంది : కేతంరెడ్డి వినోద్ రెడ్డి

- రంగనాయకులపేట ఉప్పరపాలెంలో పేదల కోసం స్వచ్ఛభారత్ లో భాగంగా కట్టిన మరుగుదొడ్లకు అధికారులు తాళాలు వేశారు
- వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- తక్షణం ఆ మరుగుదొడ్లను నిర్వహణా స్థితిలోకి తీసుకురావాలి
- పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 122వ రోజున 50వ డివిజన్ రంగనాయకులపేట లోని ఉప్పరపాలెంలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజాసమస్యల అధ్యయనం చేసి ఆ సమస్యల పట్ల పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద పలువురు మహిళలు, వృద్ధులు మరుగుదొడ్లు లేక, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయాల్సి వస్తోందనే సమస్యను చెప్పి మొరపెట్టుకున్నారు. గత ప్రభుత్వ సమయంలో స్వచ్ఛ భారత్ లో భాగంగా ఈ ప్రాంతంలో పలు ఇళ్లల్లో మరుగుదొడ్లు నిర్మించారని, మరుగుదొడ్డి నిర్మించే అవకాశం లేని ఇళ్ళ కోసం ఈ ప్రాంతంలో ఓ చోట ప్రభుత్వం కొన్ని మరుగుదొడ్లను నిర్మించిందని, వాటికి నీటి సప్లై చేసే వారని, ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రపరుచుకునే వారని అన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక నీటి సప్లై వంటి కనీస నిర్వహణ కూడా చేయలేక మరుగుదొడ్లకు తాళం వేశారని, దీంతో ఇక్కడి ప్రజలు నదిలోని బహిర్భూమికి వెళ్ళాల్సి వస్తోందని, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యను సావధానంగా విన్న కేతంరెడ్డి సంబంధిత వార్డు సచివాలయంలో అధికారులను సంప్రదించగా ఈ మరుగుదొడ్ల నిర్వహణ ప్రక్రియను మునిసిపల్ కార్పొరేషన్ వాటర్ సప్లై, డ్రైనేజి నిర్వహణ వ్యవస్థల సమన్వయంతో చేయాలని, అందుకు సిబ్బంది లేరని, దాని వల్లే సమస్యగా మారిందని తెలిపారన్నారు. తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను కేతంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం జనసేన పార్టీలోకి ఇంచార్జ్ మధుసూధన్ సమక్షంలో చేరికలు

ధర్మవరం ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చిలకం మధుసూదన్ రెడ్డి గారి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని వివిధ వార్డులకు సంబంధించి 40 కుటుంబాలు YCP పార్టీ నుండి చేరడం జరిగింది. నత్తి శ్రీరామ్ రెడ్డి (మాజీ స్టోర్ డీలర్), చేరి మరియు ఆయనతోపాటు పోతిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, రాప్తాడు నారాయణ స్వామి, బిల్లే లోకేష్,K.కాసీమ్ వలి, కొండారెడ్డి, సీనప్ప, గంగాధర్, అఖిల్ కుమార్, అశోక్, నబి, G. పని M. చిన్న, అశోక్ చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునివ్వడం జరిగింది.



## సమస్యలమీద జనసేన పోరాటం : ఎం కృష్ణాపురం జనసేన నాయకులు



మాడుగుల ( జనస్వరం ) : ఎం కృష్ణాపురం పక్కన ఉన్న గ్రానైట్ క్వారీ నుంచి అధిక సంఖ్యలో లారీలు రావడం వల్ల గ్రామానికి వెళ్లే రోడ్లు చాలా పాడైపోయాయి. జనసేన పార్టీ తరఫున మాడుగుల మండల జనసైనికులు అందరూ కలిసి క్వారీ ఇంచార్జ్ రామకృష్ణ కుర్చుని దీనికోసం చర్చించి రోడ్లు వేయమని కోరారు. వర్షాకాలం వల్ల వేసిన రోడ్లు పాడుతున్నాయని శాశ్వత పరిష్కారంగా వేసవికాలంలో తారు రోడ్డు క్వారీ తరపున వేయిస్తామని అంతలోపు చిన్న చిన్న మరమతుల్ని సిమెంట్ బుగ్గు మరియు కంకర వేసి సరి చేస్తామని రైతులకు గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మేం చూసుకుంటామని ఆయన జవాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం కృష్ణాపురం ప్రజలు, మాడుగుల మండల జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిలపక్ష రాజకీయ పార్టీలు భావనపాడు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

ఆముదాలవలస ( జనస్వరం ) : భావనపాడు కోర్టు ప్రభావిత ప్రాంతాల్లో అఖిలపక్ష రాజకీయ పార్టీలు నేతలు ఈనెల 16న తేదీన పర్యటించాలని నిర్ణయించారు. బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పేడాద రామ్మోహన్ రావు గారు మాట్లాడుతూ ప్రజలు ఆమోదం లేకుండా పోలీసులు పరహాల మధ్య భూసేకరణ చేయడం ఇల్లు కొలతలు తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇంటి యజమాని అనుమతి లేకుండా కొలతలు తీసుకోవడం భూసేకరణ ఆపాలని గ్రామం నుంచి పోలీసులు వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పీఎంజే బాబు, డి గోవిందరావు, బలం శ్రీరామ్ మూర్తి, తాండ్ర ప్రకాష్, మల్లిబాబు, కృష్ణమూర్తి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ విజయవాడ పశ్చిమ జనసేన నాయకులు

**విజయవాడ, (జనస్వరం)** : ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అని ఓడిపోయే ప్రభుత్వానికి ప్రకటించే పథకాలు ఎక్కువ అని విజయవాడ జనసేన నాయకులు అన్నారు. పెళ్లి కానుక ఇవ్వటానికి పదో తరగతి షరతులు పెట్టడం మరొక్కసారి సీఎం జగన్ ముస్లిం మైనార్టీల ఆడపిల్లలకు చేస్తున్న పచ్చి మోసం అని అన్నారు. జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముబీనా మాట్లాడుతూ వైయస్సార్ దుల్హన్ పథకం పేరుని షాది తోఫా దుల్హన్ అనే పేరు మార్చి దుల్హన్ అంటే పెళ్లికూతురు ఆడపిల్ల పేరు మీద ఉన్న దుల్హన్ పథకాన్ని పేరు మార్చి షాది తోఫా అనే పేరు పెట్టి పెళ్లి కొడుకు పెళ్లి కూతురు ఇద్దరిపై నిబంధనలు అమలు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. ముస్లిం మైనార్టీ ఆడపిల్లలు అంటే జగన్ కి అంత చులకన ఎందుకు అని, సీఎం జగన్ కి ముస్లిం మైనార్టీల గురించి కనీసం అవగాహన ఉందా అని, ముస్లిం మైనార్టీల స్థితిగతులు నిరక్షరాస్యత ముస్లిం మైనార్టీల పేదరికం అన్నీ కూడా పార్లమెంట్లో సమర్పిస్తే ముస్లిం మైనార్టీల పిల్లల పెళ్లిళ్లకు పదో తరగతి చదివి ఉండాలనే నిబంధన పెట్టడం అత్యంత బాధాకరమన్నారు. ఈ పథకంలో పెట్టిన షరతులు చూస్తుంటే ముస్లిం మైనార్టీ ఆడపిల్లల పైన వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది ఏంటి దుల్హన్ పథకం కింద ప్రతి మైనారిటీ ఆడపిల్లలకు లక్ష రూపాయలు పెళ్ళికానుక ఇస్తానన్నారని, కానీ ఈ మూడున్నర సంవత్సరాలలో




ఎంతమంది ఆడపిల్లలు పెళ్లిళ్లు చేసుకున్నారు. వాళ్ళ పరిస్థితి ఏంటి వాళ్లందర్నీ మోసం చేసినట్టు కాదా?అని, పెళ్ళికానుక పథకం అమలు చేస్తే ఈ మూడున్నర సంవత్సరాలలో ఎంతమంది పెళ్లిళ్లు చేసుకున్నారో వాళ్ళందరికీ ఇవ్వాలని, అప్పుడే ఆ పథకం అమలు చేసినట్టు అవుతుందనీ, పథకాలు పెట్టాలి కానీ లబ్ధిదారులు తక్కువగా ఉండాలి అనే భావనతో ఉంటే ఇలాంటి కండిషన్స్ పెట్టి ప్రజలను మోసం చేయొచ్చు ఆలోచనలు ఉన్నారని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మళ్లీ ఎన్నికలు వస్తున్నాయని ఎన్నికల కోసం ప్రకటన చేసినట్టు ఉంది. ఈ షాదీ తోఫా పథకం అని ,పశ్చిమ నియోజకవర్గంలోనే హాస్ హౌస్ నిర్మాణం చేయాలని, షాదీ ఖానా సీఎంచే ప్రారంభించిన ఇప్పటికే కబరిస్తాం లాగే ఉందని, సీఎం జగన్ మోహన్ రెడ్డికి మైనారిటీల పైన నిజంగా చిత్తశుద్ధి ఉంటే షాది ఖానా సామాన్య ముస్లింలకు 5000 అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన యువనాయకులు హనుమాన్ , పోలిశెట్టి శివ బుద్దన ప్రసాద్, నాగరాజు, సాంబ, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## మూడేళ్ళ తర్వాత YSR కళ్యాణమస్తు పథకం గుర్తురావడం హాస్యాస్పదం

విజయవాడ ( జనస్వరం ) : కళ్యాణమస్తు పథకానికి 10వ తరగతి పాస్ అయి ఉండాలి అని కండిషన్స్ పెట్టిన YCP నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాని మొగల్రాజపురం జనసేన నాయకులు దోమకొండ అశోక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నామన్న కళ్యాణమస్తు పథకాన్ని, గడిచిన మూడు సంవత్సరాలలో పెళ్లి చేసుకున్న పేదింటి ఆడబిడ్డలకు అమలు చేయరా? వారికి వర్తించదా? జగన్ రెడ్డి గారు సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. సంక్షేమ పథకాలకు నిబంధనలు పెట్టడం దారుణమన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఇలా పేద ప్రజలకు ఇచ్చే పథకాలకు అర్థం లేని కండిషన్స్ ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అధికారం చేపడితే వెంటనే నిరుపేద ముస్లింలకు సైతం లబ్ధి చేకూరేలా బహుళ ప్రయోజక పథకాలను ప్రవేశపెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# ఇది దేవాలయమా? లేక వైసీపీ కార్యాలయమా?




– అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని పునరుద్ధరించాలి
– అమ్మవారి ఆలయానికి రూ.70 కోట్లు నిధులు ప్రకటించి మూడు సంవత్సరాలు అవుతున్న నిధులు ఎక్కడ?

**విజయవాడ, (జనస్వరం)** : జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి విలేకరుల సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశంలో ధార్మిక మండలి సభ్యులు నారంశెట్టి కూర్మా రావు మాట్లాడుతూ ఇది దేవాలయమా? లేక వైసీపీ కార్యాలయమా? అని ఎద్దేవా చేశారు. దసరా మహోత్సవాల్లో వీఐపీల పేరుతో వైసీపీ కండువా కప్పుకొన్న ప్రతి ఒక్కరికి విఐపి పాసులు ఇవ్వటం దేవస్థానంలో ఐదు స్లాట్ లు సుమారుగా 10 గంటల దర్శన సమయం కేవలం వారికే కేటాయించి రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే లక్షలాది భక్తులకు కేవలం 5 గంటల దర్శన సమయం మాత్రమే కేటాయించారంటేనే అమ్మవారి భక్తులపై వారికి ఎంత సర్ద ఉందో అర్థమవుతుందన్నారు. పాత మంత్రి అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అయితే, కొత్త మంత్రి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా దర్శనాలు చేయించే వైసీపీ నాయకుల దళారీ వ్యవస్థగా ఏర్పాడి వీఐపీలు అనే నెపంతో దర్శనం చేపించి డబ్బులు తీసుకునే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇవ్వాలి లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మరో సభ్యురాలు శానంపూడి శిరీష మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో అన్నదానం కార్యక్రమాన్ని నిలిపివేసి దేవాదాయ శాఖ మంత్రి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపించడం దుర్మార్గమన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని , ఆలయంలో అన్యమతస్తులకి కాంట్రాక్టు కట్టబెడుతున్నారని, హిందూ మనోభావాలతో మంత్రి దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కూడా చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఆలయంలో లిఫ్ట్ సౌకర్యం వీఐపీలకు మాత్రమేనని దేవాదాయ శాఖ మంత్రి అనడం ఎంత దుర్మార్గమన్నారు. మీ పదవులు ఉన్నది భక్తులకి అమ్మవారికి సేవ చేయడానికి గాని వైసిపి నాయకులకి, వీఐపీలకి అడుగులకు మడుగులు వత్తడానికి కాదని, దేవాదాయ శాఖ మంత్రి విఐపి ల భజనలు మాని ఆలయం ఎలా అభివృద్ధి చేయాలో దృష్టి సారించాలని, రాబోయే దసరా ఉత్సవాల్లోకి పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, ఈవోకి ఎండోమెంట్ కమిషనర్ కి పలు సమస్యలపై గతంలో ఫిర్యాదులు చేసిన అవి చెత్త బుట్టమ్మకే పరిమితం అవుతున్నాయని తెలియజేశారు. పరిష్కారం వైపు గా ముందుకు సాగటం లేదని, ఇదేవిధంగా కొనసాగిస్తే మేము పోరాటం చేస్తామని హెచ్చరించారు. మరొక సభ్యులు కరిమికొండ శివరామకృష్ణ మాట్లాడుతూ 2020లో స్వయానా సీఎం దసరా నవరాత్రుల కోసం అమ్మవారి దేవాలయనికి రూ.70 కోట్ల నిధులను ప్రకటించారని, నిధులు ప్రకటించి కూడా మూడేళ్లు అవుతున్న ఒక్క రూపాయి కూడా అమ్మ వారి ఖాతాలో జమ చెయ్యలేదని, ఈ ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని, సదరు ఈ విషయం పైన గత 2021 సంవత్సరంలో మేం ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినా ఫలితం లేకపోయిందని, ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి, అమ్మవారి దర్శనానికి వచ్చే ముందు గతంలో ఇచ్చిన 70 కోట్ల నిధులను విడుదల చేసిన తర్వాత అమ్మవారి దర్శనానికి రావాలని సీఎం జగన్, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మా సవాలుని స్వీకరించాలని, గత దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆలయాలకు చేసిన అభివృద్ధి కన్నా అవినీతిపైన ఎక్కువ దృష్టి కేంద్రీకృతం చేశారని, ఆయన బాటలోనే నూతన దేవాదాయ శాఖ మంత్రి నడుస్తున్నారని అనుమానం వస్తుంది. ప్రస్తుత దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కూడా దేవాలయాల ఆస్తులను కూల్చే కార్యక్రమం అనుసరిస్తున్నారని, దుర్గగుడి వద్ద నిర్మించిన పెర్గుల రాతిమ మండపాన్ని తొలగించి వీఐపీ లకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఉద్దేశం వ్యక్తపరిచారంటేనే వైసీపీ ప్రభుత్వం వారు కూల్చటానికి ముందుంటారని, వాళ్ళ ఆనవాయితీని కొనసాగిస్తున్నారని తేటతెల్లమైందని, రాతి మండపాన్ని కూల్చటాన్ని జనసేన పార్టీ వ్యతిరేకస్తుందని అటువంటి చర్యలు జరిగితే పోరాటానికి కూడా వెనకాడభోమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నిత్తల ఉమామహేశ్వరి, బుద్దిన ప్రసాద్, రేవడి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో పవనన్న ప్రజాబాటకు విశేష స్పందన



**సూళ్లూరుపేట ( జనస్వరం )** : దొరవారిసత్రం మండలం కలగుంట గ్రామంలో మంగళవారం 38వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు పార్టీ సిద్ధాంతాలు.. ఆశయాలను వివరించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పవనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో చేపడుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమానికి విశేష స్పందన ప్రజల నుంచి లభిస్తున్నట్లు జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ తెలియజేశారు. ప్రతి గడప వద్ద ప్రజలు తమ సమస్యలు తెలియజేస్తున్నారన్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వంలో కుంటి సాకులు చెప్పి పథకాలను తొలిగిస్తున్నారన్నారు.

## మైనార్టీల మధ్య అసమానతలుపెంచడానికి ఈ పథకాన్నిపెట్టారా? : ఫిరోజ్ ఖాన్




**గుంతకల్ ( జనస్వరం )** : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఆర్భాటంగా ప్రకటించిన షాదీ తోఫా పథకం అమలులో చిత్తశుద్ధి లేదని జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గం ఫిరోజ్ విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముస్లింలలో వైఎస్ఆర్సీపి పట్ల వ్యతిరేకత లేకుండా చేసుకుని, తమకు సానుకూలంగా మార్చుకోవాలనే వ్యూహాత్మకంగా షాదీతోఫా పథకాన్ని తెరమీదకు తెచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. పథకాన్ని పొందేందుకు 10వ తరగతి విద్యార్హతలు పేర్కొనడంతో అనేక మంది పేదవారు ఈ పథకం ఫలితాలను పొందలేని విచిత్ర పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒకే అమ్మాయికి వర్తిస్తుందనటం సరైంది కాదని మైనార్టీలలో అసమానతలు పెంచేందుకే ఈ పథకాన్ని తీసుకు వచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఆరంభ శూరత్వంగా పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొద్దికాలానికే నిలిపివేసి, ప్రస్తుతం అంతే తొందరగా ఈ పథకాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వైయస్సార్సీపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వివాహమైన అర్హులైన అందరినీ పరిగణనలోనికి తీసుకుని ప్రయోజనం కల్పించాలని, విద్యార్హత నిబంధనను బేషరతుగా తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే దుల్హన్ పథకం మొత్తాన్ని లక్షకు పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చదువుకోలేకపోయిన పేదలు పెళ్లి చేసుకుంటే లబ్ధి చేకూర్చని పథకాలు ఎందుకని ఆయన ఎద్దేవా చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అధికారం చేపడితే వెంటనే నిరుపేద ముస్లింలకు సైతం లబ్ది చేకూరేలా బహుళ ప్రయోజక పథకాలను ప్రవేశపెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఖాదర్ బంగ్లా నుంచి మాచుపల్లి దాకా బ్రిడ్జి నిర్మాణం కోసం జనసేన పార్టీ నిరసన



**సిద్దవటం ( జనస్వరం )** : సిద్దవటంలోని ఖాదర్ బంగ్లా నుంచి మాచుపల్లి దాకా బ్రిడ్జి లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జనసేన నాయకులు కొన్నేపల్లి శివకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కడపకి రావాలంటే బ్రిడ్జి లేక ఆ ఏరియా ప్రజలు సిద్దవటం మీదుగా దాదాపుగా 35 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు. అదే బ్రిడ్జి నిర్మాణం చేస్తే గొల్లపల్లి, వంతాటిపల్లి, పొన్నవోలు, ఖాదర్ బంగ్లా, కొత్తపల్లి, జ్యోతి మొదలగు 15 గ్రామాలలోని ప్రజలకు 10 కిలోమీటర్లతో కడపకు చేరుకోగలరు. అక్కడ బ్రిడ్జి లేకపోవడం వలన విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందన్నారు. గతంలో ఎన్టిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆ బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఆ తరువాత వైఎస్ఆర్ గారు హామీ ఇచ్చి మరిచారన్నారు. కావున ప్రభుత్వం చర్య తీసుకొని ఆ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్, కొట్టే రాజేష్,శివకృష్ణ, ఆవుల నాగేంద్ర,బలబ్రహ్మయ్య, అతికారి సురేష్,హరి రాయల్, జనసైనికులు శ్రీనివాసులు, అజీస్, నాగమలయ్య, వెంకటేష్, అక్కడ ప్రాంత నివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ధర్మవరం కార్యక్రమంలో ప్రజలతో మమేకమైన చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం ( జనస్వరం )** : సేవ్ ధర్మవరం కార్యక్రమంలో భాగంగా 23వ రోజు 35వ వార్డు లక్ష్మీ నగర్ లో నిర్వహిస్తూ, ఇంటింటా తిరుగుతూ, ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రజలు వీధి దీపాలు, పెన్షన్, డ్రైనేజీ తదితర సమస్యలను విన్నవించుకున్నారు. ఇల్లు లేని వారు తమకు ఇంటి పట్టాలు ఇప్పించాలని వారు కోరారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డుకు తగిన న్యాయమును చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్సిపి పాలనపై విసుకు చెందారని, దాడులు, బెదిరింపులు ఇక సాగవని వారు తెలిపారు. నిత్యావసర ధరలతో పాటు డీజిల్ పెట్రోల్ ధరలు అధికం కావడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు జనసేన పార్టీకి పట్టం కట్టబోతున్నారని, రాష్ట్ర ప్రజల సమస్యలు తప్పక తీర్చే దిశలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నడుము కట్టారని భరోసా ఇచ్చారు. చేనేత కార్మికులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలం చెందిందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి రావడం స్పష్టమని, ప్రజల కష్టాలను సమస్యలను తప్పక తీరుస్తామని భరోసా ఇచ్చారు.

## ఆత్మకూరులో ఘనంగా పవనన్న ప్రజా బాట కార్యక్రమం

**ఆత్మకూరు ( జనస్వరం )** : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయాలన్న సంకల్పంతో ఆత్మకూరు నియోజకవర్గంలో మొదలుపెట్టిన పవన్ అన్న ప్రజాబాట కార్యక్రమం ఈరోజు మూడో రోజుకు చేరుకుంది. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన నర్సాపురం,జాలయ్య నగరంలలో ఈరోజు పర్యటించి అక్కడ స్థానిక సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్నప్పటికీ,ఒకటో వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా ప్రజల ప్రాథమిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీ మరియు మంచినీటి సౌకర్యం లాంటి కనీస అవసరాలు కూడా ప్రజలు నోచుకోలేకపోవడం ఎంతో దురదృష్టకరమని పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పాటుతుందని అప్పుడు ఆత్మకూరు మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సురేంద్ర, వంశీ, చంద్ర ,సురేష్, అనిల్, నాగరాజు, భాను కిరణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## జనంకోసం జనసేన కార్యక్రమంలో ప్రజల వద్దకు జనసేన నాయకులు వబ్బిన సత్యనారాయణ

**శృంగవరపుకోట ( జనస్వరం )** : వేపాడ మండలం లోని గ్రామాలు ఆకులసీతం పేట, కొంపిల్లి(కుమ్మపల్లి), మరియు లక్కవరపు కోట మండలం కల్లెపల్లిరేగలోని ప్రజల వద్దకు చేరుకుని జనసేన పార్టీ మేనిఫెస్టో, షణ్ముఖ వ్యూహం గురించి వివరించారు జనసేన నాయకులు వబ్బిన సత్యనారాయణ. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ గుర్తు కు ఓటు వేసే బాధ్యత కుటుంబం మొత్తం తీసుకోవాలని తెలియజేస్తూ కరపత్రాలు పంచారు. ఆయాగ్రామాల్లో పలుచోట్ల వినాయక అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని తదుపరిగా జనసేన పార్టీ యువతకు టీ షర్ట్ లు పంచారు. ఆయా గ్రామాల్లో జనసైనికులు మాట్లాడుతూ, మా ఇంట్లో కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్ గారు కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు చేస్తున్న సహాయం గురించి వివరించి జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ గుర్తుకి ఓట్లు వేయించే బాధ్యత తీసుకుంటామని తెలీయజేశారు.



## సేవ్ ధర్మవరం కార్యక్రమంలో ప్రజలతో మమేకమైన చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం ( జనస్వరం )** : సేవ్ ధర్మవరం కార్యక్రమంలో భాగంగా 23వ రోజు 35వ వార్డు లక్ష్మీ నగర్ లో నిర్వహిస్తూ, ఇంటింటా తిరుగుతూ, ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రజలు వీధి దీపాలు, పెన్షన్, డ్రైనేజీ తదితర సమస్యలను విన్నవించుకున్నారు. ఇల్లు లేని వారు తమకు ఇంటి పట్టాలు ఇప్పించాలని వారు కోరారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డుకు తగిన న్యాయమును చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్సిపి పాలనపై విసుకు చెందారని, దాడులు, బెదిరింపులు ఇక సాగవని వారు తెలిపారు. నిత్యావసర ధరలతో పాటు డీజిల్ పెట్రోల్ ధరలు అధికం కావడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు జనసేన పార్టీకి పట్టం కట్టబోతున్నారని, రాష్ట్ర ప్రజల సమస్యలు తప్పక తీర్చే దిశలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నడుము కట్టారని భరోసా ఇచ్చారు. చేనేత కార్మికులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలం చెందిందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి రావడం స్పష్టమని, ప్రజల కష్టాలను సమస్యలను తప్పక తీరుస్తామని భరోసా ఇచ్చారు.



## కొల్లివలస రోడ్ల దుస్థితిపై జనసేన ఎంపీటీసీ మరియు నాయకులు కలెక్టర్ కు ఫిర్యాదు

**శ్రీకాకుళం ( జనస్వరం )** : శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గం,సంత కొల్లివలస జంక్షన్ లో రోడ్లు దుస్థితిపై జనసేన పార్టీ నాయకులు సంతోష్ నాయుడు, సంగం నాయుడు, గడే. కిషోర్ మరియు అంపిలి. విక్రమ్(ఎంపీటీసీ) స్పందన కార్యక్రమంకు వెళ్లి నేరుగా కలెక్టర్ గారికి సమస్య చెప్పడం జరిగింది. గుంతలు వలన చాలా మంది ప్రజలు పడిపోతున్నారని కలెక్టర్ వద్ద వ్యక్తం చేశారు. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అధికారులు సత్వరమే పరిష్కారం చూపుతామన్నారు.



## లాయర్ జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "నా సేన కోసం నా వంతు" కార్యక్రమం

అనంతపురం ( జనస్వరం ) : అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన కార్యక్రమంలో భాగంగా, అనంతపురం నియోజకవర్గంలో "నా సేన కోసం నా వంతు" కార్యక్రమ ఆవశ్యకతను తెలియజేసారు. ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు పుర ప్రజలతో మమేకమై, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ, స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలగిరి చరణ్ తేజ, మెరుగు శ్రీనివాస్, జయకృష్ణ, ఎల్లుట్ల మంజునాథ్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## చంద్రగిరిలో నా సేన కోసం నా వంతు కార్యక్రమం

**చంద్రగిరి ( జనస్వరం )** : జిల్లా అధ్యక్షులు dr పసుపులేటి హరిప్రసాద్ గారి ఆదేశాలమేరకు, జిల్లా కార్యదర్శి దేవర మనోహర్ సూచనలతో చంద్రగిరి మండలంలో స్థానిక మండలనాయకుల ఆహ్వానం మేరకు యువరాజ్ అద్వర్యం లో నాసేన కోసం – నా వంతు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్క జనసైనికులు, నాయకులు, మెగాఅభిమానులు, జనసేన సానుభూతిపరులు, జనసేన మెంబర్షిప్ తీసుకున్న ప్రతి ఒక్క సైనికుడు జనసేనపార్టీ నాసేన కోసం నా వంతు కార్యక్రమంలో భాగస్వాములై తమవంతు ఆర్థికసహాయం చెయ్యాలని పార్టీని ఆర్థికంగా బలపరచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, మంజుల వాణి, ఆశ, కుసుమ, ఐతేపల్లి సాయి, రాకేష్, లోకేష్, నాగదిలీప్, బాషా, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.




## అమరావతి రైతులు చేస్తున్న మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపిన గుంటూరు జనసేన నాయకులు

అమరావతి, (జనస్వరం) : అమరావతి రాజధాని రైతులు చేస్తున్న దీక్ష 1000 రోజులు అయిన సందర్భంగా ఈరోజు "అమరావతి నుండి అరసవల్లి పాదయాత్ర 2.0" వరకు రైతులు పాదయాత్ర మొదలు పెట్టారు. ఈ పాదయాత్ర మొత్తం 60 రోజులలో పూర్తి అవుతుంది. రైతులు చేస్తున్న ఈ మహా పాదయాత్రకు సంఘీభావంగా గుంటూరు జనసేనపార్టీ నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని రైతులకు మద్దతుగా వారితో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1000 రోజులుగా అమరావతి రైతులు పోలీస్ కేసులకు భయపడకుండా, లారీ దెబ్బలకు వెరవకుండా, బెదిరింపులకు లొంగకుండా చేస్తున్న ఉద్యమం ఓ గొప్ప అధ్యాయం అని చెప్పారు. రాజధాని రైతులు చేపట్టిన పాదయాత్రకు జనసేనపార్టీ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. అమరావతి రైతులు గతంలో న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు చేపట్టిన పాదయాత్రకు సైతం జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచన మేరకు జనసేనపార్టీ శ్రేణులు మద్దతు తెలిపారు. సంఘీభావంగా పాదయాత్రలోనూ పాల్గొన్నాం. అధికారం చేపట్టిన దగ్గర నుంచి అమరావతి రైతుల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఈ ప్రభుత్వం తీరును ప్రజలంతా గమనించాలి. మూడేళ్లలో అమరావతికి ఒక ఇటుక కూడా పేర్చని ఈ ముఖ్యమంత్రి, రాజధానిని అడ్డుకోవడానికి, అమరావతి రైతులకు ఆటంకాలు సృష్టించడానికి మాత్రం రకరకాల ప్రయత్నాలు చేయడం సిగ్గు చేటు. ఒక పక్క న్యాయస్థానాలు చెబుతున్నా వినకుండా, మళ్ళీ మళ్ళీ మూడు రాజధానుల పాట పాడడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉంది. కచ్చితంగా ఇలాంటి కుట్రలను జనసేనపార్టీ తరపున అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కడప మాణిక్యాలరావు, నారదాసు రామచంద్ర ప్రసాద్, యర్రగోపుల నాగరాజు, శిఖా బాలు, కొర్రపాటి నాగేశ్వరరావు, నెల్లూరు రాజేష్, మహంకాళి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పెదరావుపల్లి, చినరావుపల్లిలో జనం కోసం జనసేన కార్యక్రమం

**విజయనగరం ( జనస్వరం )** : అశాంతి, అవినీతి పెరిగిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో నీతివంతమైన రాజకీయాలకు తెరతీసిన పవన్ కల్యాణ్ గారి లాంటి వ్యక్తి నాయకత్వం రాష్ట్రానికి అవసరమని జనసేన పార్టీ ఎస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్యనారాయణ పేర్కొన్నారు. నాయకులు గొరపల్లి రవికుమార్ గారి ఆధ్వర్యంలో కొత్తవలస మండలం పెదరావుపల్లి, చినరావుపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే షణ్ముఖ వ్యూహం గురించి ప్రచారం చేశారు. వబ్బిన సత్యనారాయణ గారు మాట్లాడుతూ జనసేన షణ్ముఖ వ్యూహంతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రజలు స్వయం సమృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు. ఇటువంటి గొప్ప ఆలోచనలు ఉన్న పవన్ కల్యాణ్ గారి నాయకత్వాన్ని ప్రజలంతా బలపరచాలని కోరారు. పార్టీ నాయకులు గొరపల్లి రవికుమార్ గారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారనడానికి ఈ స్పందనే నిదర్శనమని



పేర్కొన్నారు. నాయకులు వబ్బిన సన్యాసినాయుడు మాట్లాడుతూ భూకబ్జాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ గురించి ప్రజల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దీనిపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తూరిబిల్లి విజయ్ కుమార్, మల్లువలస శ్రీను, నక్కరాజు సతీష్, రుద్ర నాయుడు, రామ కాశీ, మదిన రాజేష్, చందక హర్ష, మదిన రమేష్, టి.దేవీ ప్రసాద్, జి. గౌరీ నాయుడు, ఏదువాక రాజు, గొరపల్లి వెంకటరావు, పెంటకోట శ్రీను, ముచ్చ శ్రీను, ఇరోతి రమణ పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరికలు

విజయనగరం ( జనస్వరం ) : జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటి సభ్యులు PAC చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో, విజయనగరం జిల్లా, సీతంపేట మండలం, దోనుబాయ్ కి చెందినటువంటి రిటైర్డ్ యస్. బి. ఐ బ్యాంక్ మేనేజర్ కోరంగి. నాగేశ్వరావు, మంగళాపురంకి చెందిన జల్లు సోంబాబు, ఆయన సతీమణి జల్లు శ్రీదేవి, వైస్సార్సీపీ పార్టీ నుంచి జనసేన పార్టీలో మంగళగిరి పార్టీ ఆఫీస్ లో చేరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని, పాలకొండ నియోజకవర్గం నాయకులు గర్భనా సత్తిబాబు, జనసేన జానీ, వెంకట్ రమణ, నరేంద్ర, దీపక్ పాల్గొన్నారు.



## అడ్డుకోవడానికి ఉన్న శ్రద్ధ... అండగా నిలవడానికెందుకుండదు?
## జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

– అమరావతి రైతుల కోసం పది నిమిషాలు సమయం కేటాయించలేని ముఖ్యమంత్రి
– ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధాని అన్నది జనసేన విధానం
– గత ప్రభుత్వంలోనూ రైతుల తరపున జనసేన పోరాడింది
– మూడు రాజధానులు తెర మీదకు తీసుకురావడం రాజకీయ క్రీడ
– ముళ్ల కంచెలు దాటి రైతుల కోసం నిలిచిన నాయకుడు పవన్ కళ్యాణ్
– రేపటి నుంచి అమరావతి రైతులు తలపెట్టిన మహా పాదయాత్రకు జనసేన మద్దతు
– తెనాలిలో విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

తెనాలి, (జనస్వరం) : అమరావతి రైతుల సమస్యలు వినడానికి 10 నిమిషాల సమయం కేటాయించని ఈ ముఖ్యమంత్రి... వారు చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవడానికి మాత్రం నానా రకాల తంటాలు పడుతున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. 1000 రోజులుగా అమరావతి రైతులు పోలీస్ కేసులకు భయపడకుండా, లాఠీ దెబ్బలకు వెరవకుండా, బెదిరింపులకు లొంగకుండా చేస్తున్న ఉద్యమం ఓ గొప్ప అధ్యాయం అని చెప్పారు. రాజధాని రైతులు రేపటి నుంచి చేపట్టే పాదయాత్రకు జనసేన పార్టీ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. తెనాలిలో ఆదివారం నాదెండ్ల మనోహర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "రాజు మారినప్పుడల్లా రాజధాని మారదు అనే విధానంలోనే జనసేన పార్టీ మొదటి నుంచి కట్టుబడి ఉంది. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి అని పార్టీ నాయకులతో చర్చించి ఒక విధానపరమైన నిర్ణయం పార్టీ తరపున తీసుకున్నాం.. దానికి కట్టుబడి ఉన్నాం. అమరావతి రైతులు గతంలో న్యాయస్థానం నుంచి దేవస్థానం. వరకు చేపట్టిన పాదయాత్రకు సైతం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచన మేరకు జనసేన పార్టీ శ్రేణులు మద్దతు తెలిపాయి. సంఘీభావంగా పాదయాత్రలోనూ పాల్గొన్నాం. అధికారం చేపట్టిన దగ్గర నుంచి అమరావతి రైతుల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఈ ప్రభుత్వం తీరును ప్రజలంతా గమనించాలి. మూడేళ్లలో అమరావతికి ఒక ఇటుక కూడా పేర్చని ఈ ముఖ్యమంత్రి, రాజధానిని అడ్డుకోవడానికి, అమరావతి రైతులకు ఆటంకాలు సృష్టించడానికి మాత్రం రకరకాల ప్రయత్నాలు చేయడం సిగ్గు చేటు. ఒక పక్క న్యాయస్థానాలు చెబుతున్నా వినకుండా, మళ్ళీ మళ్ళీ మూడు రాజధానుల పాట పాడడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉంది. కచ్చితంగా ఇలాంటి కుట్రలను జనసేన పార్టీ తరపున అడ్డుకుంటాం.




• వైసీపీ పాలకులు రైతులను మోసం చేస్తున్నారు.


రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది అని ప్రగాఢంగా నమ్మిన నాయకుడు పవన్ కళ్యాణ్. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. అమరావతి రైతులకు రకరకాల అడ్డంకులు సృష్టించి ఆనందపడుతున్నారు. గత ప్రభుత్వంలోనూ రైతుల తరపున జనసేనపార్టీ పోరాడింది. స్వయంగా పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగి అప్పట్లో ప్రభుత్వాన్ని నిలదీశారు. భూ సేకరణ విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా జనసేనపార్టీ ముందడుగు వేసింది. గత ప్రభుత్వం అమరావతి కోసం సమీకరించిన 30 వేల ఎకరాల్లో భూములు ఇచ్చినవారు ఎక్కువగా రెండు ఎకరాలు, ఎకరా ఉన్న సన్న, చిన్నకారు రైతులే. వారిని కూడా ముప్పు తిప్పలు పెట్టేలా ఈ ప్రభుత్వం వ్యవహరించడం అత్యంత దుర్మార్గం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమరావతి రైతులకు కౌలు డబ్బులు ఇవ్వని సమయంలో పవన్ కళ్యాణ్ ఆ గ్రామాల్లో పర్యటించారు. మూడు రాజధానులు అని ప్రకటించాక అక్కడి రైతులకు అండగా నిలిచేందుకు వెళ్తుంటే పోలీస్ అనుమతి ఇవ్వలేదు. ఆ సమయంలోను దేనికి వెరవకుండా, భయపడకుండా ముళ్ల కంచెలు దాటి మరి పవన్ కళ్యాణ్ జరిపిన పాదయాత్రగా వెళ్లి రైతులకు పూర్తి భరోసా ఇచ్చారు. అలాగే ప్రతి సందర్భంలోనూ అమరావతి రైతులు చేస్తున్న ఉద్యమాలకు, పోరాటాలకు జనసేనపార్టీ అండగా నిలబడింది. ప్రత్యక్షంగా వారి ఉద్యమాల్లో పాల్గొన్నాం. అమరావతి రైతుల సమస్య కేవలం ఆ ప్రాంతానిది కాదు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సమస్య. ఆంధ్రులందరి సమస్య.

– మహా పాదయాత్రలో జనసేన శ్రేణులు పాల్గొంటారు

సెప్టెంబర్ 12వ తేదీ నుంచి అమరావతి రైతులు చేపట్టబోయే మహా పాదయాత్రకు జనసేనపార్టీ పూర్తి మద్దతును తెలుపుతోంది. జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచన మేరకు జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా నియోజకవర్గాల్లో మహా పాదయాత్రకు మద్దతుగా నిలవాలి. రైతులకు అండగా నిలబడి పాదం కలపాలి. కచ్చితంగా రైతుల పాదయాత్రకు ఈ ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా ఉంటుందని భావిస్తున్నాం. ఒకపక్క న్యాయస్థానంలో సైతం. రైతుల పాదయాత్రకు సానుకూలమైన స్పందన రావడం శుభ సూచకం. దీనిపై ప్రభుత్వం కూడా తగు విధంగా పాదయాత్రకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. అన్ని నియోజకవర్గాల్లోనూ జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు మహా పాదయాత్రలో పాల్గొని రైతులకు అండగా నిలుద్దాం" అని మనోహర్ అన్నారు. సమావేశంలో జనసేనపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా ఉపాధ్యకులు ఇస్మాయిల్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, పార్టీ నేతలు దివ్వెల మధుబాబు, రమణరావు తదితరులు పాల్గొన్నారు.



గణపతి లడ్డూ వేలం డబ్బుతో రోడ్డు మరమ్మతు చేయించుకున్న గ్రామస్తులు.



ప్రత్యర్థులను ఎదిరించడానికి బూతుపురాణాన్ని ఆశ్రయించిన వైకాపా ప్రజాప్రతినిధులు!